మార్పు కోసం ...

# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

విలేకరులు కావలెను

హైదరాబాద్, అమరావతి
కేంద్రాలుగా
నడుపబడుతున్న
మరో ఉదయం
(అక్రిడేషన్ కలిగి ఉన్న)
తెలుగు దినపత్రికకు తెలంగాణ
ఆంధ్ర ప్రదేశ్ లలోని అన్ని జిల్లాలకు
ఇన్చార్జులు, నియోజకవర్గం మండలాలకు
విలేకరులు కావలెను

మరిన్ని వివరాలకు సంపాదించండి
సెల్:9154842842

ప్రచురణ : హైదరాబాద్, ఖమ్మం, అమరావతి, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి/ చీఫ్ ఎడిటర్ : జి. శ్రీధర్ /సంపుటి :5 సంచిక 118/ 20 సోమవారం, నవంబర్ 2023 పేజీలు: 4/వెల రూ5/-

## రాహుల్ గాంధీ కొల్లాపూర్‌కు ఎందుకు వచ్చాడు?

తెలంగాణ ఇస్తానని చెప్పిన కాంగ్రెస్ ఆ తర్వాత బీఆర్ఎస్‌ను చీల్చే కుట్ర చేసిందన్న కేసీఆర్

కాంగ్రెస్ వెనుకబడిన ప్రాంతం అన్న తెలంగాణ ఇప్పుడు సస్యశ్యాలమైందన్న కేసీఆర్

తెలంగాణను సర్వనాశనం చేసి ఇప్పుడు సిగ్గులేకుండా ఓట్లు అడుగుతున్నారని ఆగ్రహం



తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తానని చెప్పిన కాంగ్రెస్ ఆ తర్వాత మాట తప్పిందని, పైగా 2004లో పార్టీని చీల్చే ప్రయత్నం చేసిందని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. కొల్లాపూర్‌లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడుతూ... బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ కోసం అన్నారు. ఐదారు దశాబ్దాలు పాలించిన కాంగ్రెస్ ఏం చేసిందో ప్రజలు ఆలోచించాలని కోరారు. ఒకనాడు ఉన్న తెలంగాణను ఊడగొట్టింది... ఆ తర్వాత తెలంగాణ ఇస్తానని మాట తప్పింది... కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. మహబూబ్ నగర్‌లో ఒకప్పుడు గంజి కేంద్రాలు నడిచేవన్నారు. ఇప్పుడు వచ్చిన మార్పును అందరు చూడాలని విజ్ఞప్తి చేశారు.కాంగ్రెస్ పాలించిన 50 ఏళ్ల తెలంగాణ ప్రాంతాన్ని పట్టించుకోకుండా వదిలేసిందని, పైగా వెనుకబడిన ప్రాంతమని, గరీబు ప్రాంతమని పేర్లు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారు వెనుకబడిన ప్రాంతం అన్న తెలంగాణ ఇప్పుడు

మిగతా 2 లో

## తెలంగాణను ఎలా ముందుకు నడిపించాలో కాంగ్రెస్‌కు తెలుసు

తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు సోనియా గాంధీ రాష్ట్రం ఇచ్చారన్న ప్రియాంక

గిరిజనులు, ఆదివాసీల అభివృద్ధికి ఇందిర ఎంతో చేశారని వ్యాఖ్య

ఎన్నికల్లో కాంగ్రెస్ అద్భుత విజయం సాధిస్తుందని ధీమా



తెలంగాణను ఎలా ముందుకు నడిపించాలో కాంగ్రెస్ పార్టీకి తెలుసునని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ అన్నారు. ఆదివారం ఖానాపూర్ కాంగ్రెస్ విజయభేరి సభలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు అని, అందుకే తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారన్నారు. ఇందిరాగాంధీ మరణించి 40 ఏళ్లైనా ఇంకా ప్రజల గుండెల్లో ఉన్నారన్నారు. ఆమె చేసిన పనుల వల్ల ప్రజలు ఆరాధిస్తున్నట్లు చెప్పారు. ఆదివాసీ సంస్కృతి ప్రపంచంలోనే అత్యున్నతమైనది అన్నారు. గిరిజనులు, ఆదివాసీల అభివృద్ధికి ఇందిరాగాంధీ కృషి చేశారన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ అద్భుత విజయం సాధిస్తుందన్నారు.ప్రత్యేక రాష్ట్రం వచ్చినా... కేసీఆర్ అధికారంలోకి వచ్చి పదేళ్లయినా ప్రజల కలలు సాకారం కాలేదన్నారు. యువతకు కేసీఆర్ ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేస్తామన్నారు. రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు. ఉద్యమకారుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామన్నారు. ఇదిలా ఉండగా, ఈ రోజు క్రికెట్ వరల్డ్ కప్ ఫైనల్ ఉండటంతో భారత జట్టుకు శుభాకాంక్షలు తెలిపారు. టీమిండియా బ్యాటింగ్, బౌలింగ్‌లో రికార్డులు సృష్టిస్తోందన్నారు. జీతేగా.. జీతేగా.. ఇండియా జీతేగా అంటూ నినాదాలు చేశారు.

## దళిత ముఖ్యమంత్రిపై ప్రకటన చేస్తావా? లేదా, ఎన్నికల కోసం డ్రామాలని ఒప్పుకుంటావా?

## కేసీఆర్ ను నిలదీసిన షర్మిల

-కేసీఆర్ నోట మళ్లీ దళిత ముఖ్యమంత్రి మాట వచ్చిందని, ఇది కొత్త కుట్రకు నిదర్శనమన్న షర్మిల

-దళిత వ్యక్తి పక్కన కూర్చుంటే పక్కకు నెట్టిన నీచ సంస్కృతి కేసీఅర్‌ది అని మండిపాటు

- అవసరం వచ్చినప్పుడు దళిత సీఎం అంటే నమ్మే రోజులు లేవన్న షర్మిల



కేసీఆర్ నోట మళ్లీ దళిత ముఖ్యమంత్రి మాట వచ్చిందని, అసెంబ్లీ వేదికగా దళిత సీఎంపై మాట మార్చిన కేసీఆర్.. సమయం వచ్చినప్పుడు దళితుడిని ముఖ్యమంత్రిగా చేస్తానని చెప్పడం కొత్త కుట్రకు నిదర్శనమని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఆమె ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై విమర్శలు గుప్పించారు. దళితుల బిడ్డల ఓట్లు అవసరమైతే గానీ దొరకు 10 ఏళ్ల కింద ఇచ్చిన మాట గుర్తుకు రాలేదన్నారు. తెలంగాణకు తొలి ముఖ్యమంత్రి దళితుడే అంటూ ఉద్యమంలో దొంగ మాటలు చెప్పి మోసం చేశారని మండిపడ్డారు. కనీసం రెండోసారి అధికారంలోకి వచ్చాక ఉప ముఖ్యమంత్రి కూడా ఇవ్వకుండా దళిత సమాజాన్ని కించపరిచారన్నారు. దళిత వ్యక్తి పక్కన కూర్చుంటే పక్కకు నెట్టిన నీచ సంస్కృతి దొర కేసీఅర్‌ది అన్నారు. పాలనలో సంక్షేమాన్ని తుంగలో తొక్కి... మూడెకరాల భూమి నుంచి దళిత బంధు వరకు... డబుల్ బెడ్ రూం ఇళ్ల నుంచి కార్పొరేషన్ రుణాల దాకా అన్నింటా మోసాలే అన్నారు. పదేళ్ల పాలనలో దళితులపై లాఠీలు ఝళిపించిన ఘనత కేసీఆర్‌ది అన్నారు. దళిత మహిళలను లాకప్ డెత్ చేయించిన నియంత పాలన కేసీఆర్‌దే అన్నారు. అసెంబ్లీ వేదికగా దళిత ముఖ్యమంత్రి పై మాట మార్చిన దొర గారు... సమయం వచ్చినప్పుడు దళితుడిని సీఎం చేస్తానని చెప్పడం కొత్త కుట్రకు నిదర్శనమన్నారు. నిజంగా దళిత బిడ్డను ముఖ్యమంత్రిని చేయడానికి ఇప్పుడు సమయం లేదా? అర్హతలు ఉన్న దళిత నాయకులు లేరా? లేక మీ తాలిబాన్ పాలనలో అసలు దళితులకు రాజ్యాధికారం వద్దా? అని ప్రశ్నించారు. ఒకవైపు కొడుకును సీఎం చేసేందుకు మోదీతో తెరచాటు ఒప్పందాలు చేసుకుంటూ.. అవసరం వచ్చినప్పుడు దళిత సీఎం అంటే నమ్మే రోజులు పోయాయన్నారు. దమ్ముంటే... దళితులపై నిజంగా ప్రేమ ఉంటే... ఎన్నికల ముందే దళిత ముఖ్యమంత్రిపై ప్రకటన చేయాలని సవాల్ చేశారు. లేదంటే ఈ డ్రామాలన్నీ ఎన్నికల కోసమే అని ఒప్పుకోవాలన్నారు.

# బహుజన రాజ్య స్థాపన ద్వారానే పేదల కష్టాలు తీరుస్తాం

డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నర్సంపేట పట్టణంలో డాక్టర్ ప్రవీణ్ కుమార్ భారీ ర్యాలీ జరిగింది

డాక్టర్ గుండాల మదన్ కుమార్ అది ఏనుగు ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు బహుజన రాజ్య స్థాపిద్దాం.

**వరంగల్ జిల్లా నవంబర్ 19 (మరో ఉదయం):**

నర్సంపేట నుండి ప్రారంభం అవుతుందని అన్నారు పేదలు కూడా ఆర్థికంగా ఎదగాలని ,కోలాటాలు ఆడే మహిళలకు కంప్యూటర్ నేర్పిస్తామన్నారు డప్పు పుగొట్టిన డబ్బు కళాకారులకు బెంజ్ కార్ల లో తిరిగే రోజులు వస్తాయన్నారు, అగ్రవర్ణ రెడ్డి పాలకుల కు ఓటమి తప్పదని అన్నారు ,పేద ,కార్మిక రైతు మహిళలకు ఇంటికి ఒక వాషింగ్ మిషన్ ఇచ్చి మీ పని భారం తగ్గే విధంగా చేస్తామన్నారు మండలాలకు ఒక ఇంటర్నేషనల్ స్కూల్ ఉన్నత విలువలతో కూడిన మెరుగైన విద్య , మెరుగైన వైద్యం ,ఉద్యోగ ఉపాధి కల్పనలో బిఎస్పి పార్టీ ముందు ఉంటుందని అన్నారు డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ రెండు గంటలు ఆలస్యం అయినప్పటికీ ప్రజలందరూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారి కోసం కళాకారుల నా ట్యలతో డప్పులతో ఆనందంలో మునిగిపోయారు , మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సొప్పరి ప్పరి శంకర్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజుల అందరూ ఏకమై డాక్టర్ మదన్ కుమార్ గారిని గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలోడివిజన్ అధ్యక్షులు బుర్రి సాగర్ ,మాసాని రమేష్, జిల్లా అధ్యక్షులు మంద శ్యామ్ భయ్యా షణ్ముఖి రమ, బయ్యా కిషోర్, ఝాన్సీ, యశ్వంత్ ,చందు , ఒంటేరు రాములు రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల ఇన్చార్జిలు పాల్గొన్నారు.







## టీమిండియాకు తీవ్ర నిరాశ...

# వరల్డ్ కప్ విజేత ఆస్ట్రేలియా

ఫైనల్లో 6 వికెట్ల తేడాతో నెగ్గిన ఆసీస్

ఆసీస్ టార్గెట్ 241 రన్స్... 43 ఓవర్లలో ఛేదించిన వైనం

సెంచరీతో ఆసీస్ విజయంలో కీలక పాత్ర పోషించిన ట్రావిస్ హెడ్

చక్కని సహకారం అందించిన లబుషేన్

ఆసీస్ ఖాతాలో 6వ ప్రపంచకప్

భారత గడ్డపై జరిగిన వరల్డ్ కప్ ను పాట్ కమిన్స్ నాయకత్వంలోని ఆస్ట్రేలియా జట్టు ఎగరేసుకెళ్లింది. అలా ఇలా కాదు... టోర్నీలో తొలి రెండు మ్యాచ్ ల్లో ఓడిపోయి, ఆ తర్వాత వరుస విజయాలు సాధించి, ఆఫ్ఘన్ వంటి జట్టుపై అద్భుత రీతిలో పోరాడి, సెమీస్ లో దక్షిణాఫ్రికాను మట్టికరిపించి ఫైనల్ చేరిన ఆసీస్ జట్టు... ఫైనల్లో ఆతిథ్య టీమిండియాను ఓడించి సగర్వంగా వరల్డ్ కప్ ను ఒడిసిపట్టింది. ఇవాళ అహ్మదాబాద్ లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగిన ఫైనల్ మ్యాచ్ లో కంగారూలు ఆల్ రౌండ్ ప్రదర్శన కనబరిచి 6 వికెట్లతో తేడాతో ఘనవిజయం సాధించారు. తొలుత టీమిండియాను 240 పరుగులకు పరిమితం చేసిన ఆస్ట్రేలియన్లు... 241 పరుగుల లక్ష్యాన్ని 43 ఓవర్లలో 4 వికెట్లకు ఛేదించారు. తద్వారా రికార్డు స్థాయిలో 6వ ప్రపంచకప్ టైటిల్ ను సాధించారు. ఆసీస్ విజయంలో బౌలర్లు, ఓపెనర్ ట్రావిస్ హెడ్ ప్రధాన పాత్ర పోషించారు. బౌలర్లు స్టార్క్, హేజెల్ వుడ్ కెప్టెన్ కమిన్స్ విశేషంగా రాణించి టీమిండియాను 240 పరుగులకు ఆలౌట్ చేయగా... 241 పరుగుల లక్ష్యఛేదనలో ట్రావిస్ హెడ్ చిరస్మరణీయ సెంచరీతో అదరగొట్టాడు. హెడ్ కు లబుషేన్ తోడవడంతో ఆ భాగస్వామ్యాన్ని



విడగొట్టేందుకు టీమిండియా విఫలయత్నాలు చేసింది. కానీ కొరకరానికొయ్యల్లా మారిన ఈ ఇద్దరు బ్యాటర్లు ఆతిథ్య జట్టుకు విజయాన్ని దూరం చేశారు. హెడ్ 137 పరుగులు చేయగా, లబుషేన్ 58 పరుగులతోనూ అజేయంగా నిలిచారు. హెడ్ 120 బంతులాడి 15 ఫోర్లు, 4 సిక్సులు కొట్టాడు. టీమిండియా బౌలర్లలో బుమ్రా 2, షమీ 1, సిరాజ్ 1 వికెట్ తీశారు. 2003 వరల్డ్ కప్ ఫైనల్లో ఎదురైన పరాభవానికి టీమిండియా నేడు ప్రతీకారం తీర్చుకుంటుందని అందరూ భావిస్తే... ఆస్ట్రేలియా జట్టు తాను అంచనాలకు అందే జట్టును కాదంటూ వరల్డ్ కప్-2023 విజేతగా నిలిచింది. ఆస్ట్రేలియా గతంలో 1987, 1999, 2003, 2015లోనూ వన్డే వరల్డ్ కప్ టైటిళ్లు నెగ్గింది.

మరో ఉదయం

## కాంగ్రేస్ పార్టీ లో బీఆర్ఎస్ - సిపిఎం పార్టీల నుండి భారీ చేరికలు

**వేములపల్లి నవంబర్ 19 (మరో ఉదయం):**

వేములపల్లి మండలం మొల్కపట్నం గ్రామానికి చెందిన బీఆర్ఎస్-సిపిఎం పార్టీలకు చెందిన దాదాపు 100 కుటుంబాలకు చెందిన 250 మంది మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి సమక్షంలో ఆదివారం అయన నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి వారికి కండవల కప్పి పార్టీలోకి ఆహ్వానించారు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించినటువంటి ఆరు గ్యారెంటీలతోపాటు మేనిఫెస్టోకి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడబోయిన అర్జున్,వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కృపయ్య, డిసిసి ఉపాధ్యక్షుడు రావు ఎల్లారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ పేరెల్లి నాగేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు కిరణ్ రెడ్డి, ఉప సర్పంచ్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు



## మనోహరబాద్ మండలంలో ఈటెల జోరు... పలు గ్రామాల సర్పంచిలు చేరిక...

### బీజేపి పార్టీకి ప్రధాన పాత్ర పోషిస్తున్న మనోహరబాద్...ఈటెల..

**మనోహరబాద్ నవంబర్ 19 (మరో ఉదయం):**

స్థానికత సిరత్వం దానిని మించిన దైర్యం ఆత్మాభిమానం మన సొంత గూటికి చేరినప్పుడే ఉంటుందని నాయకులు బావిగ్వేధం గురిచేశారు. మనోహరబాద్ మండల పరిధిలో కల్లకల్ సర్పంచి నత్తి మల్లేష్ అధ్వర్యంలో ఆదివారం నాడు బారీగా సర్పంచిల చేరిలకు జరిగాయి ఈ సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గ అభ్యర్థి ఈటెల రాజేందర్ మొదటగా కాలాకల్ బంగారమ్మ గుడికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం కూచారం కొండాపూర్ కొనయపల్లి గ్రామ సర్పంచి లు అయిన జక్కెడి నరేందర్ రెడ్డి, చింతల మమతా రవి, ప్రభావతి నర్సింలు మరియు రాష్ట్ర నయకులు చంద్ర శేకర్ ముదిరాజ్ ఆయా గ్రామాలకు చెందిన ఉపసర్పంచి లు వార్డు సభ్యులు ఉద్యమకారులు తదితరులు పార్టీలో ఈటెల సమక్షంలో కండువా కప్పుకున్న ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టాలని నిరుపేదల భూములకు రక్షగా ఉంటామని వారు హామీ ఇచ్చారు.ఆడబిడ్డలకు అండగా నాలుగు ఉచిత గ్యాస్ సిలిండర్ సరఫరా అవుతుంది అని అన్నారు.కేసిఆర్ అంటే ఏంటో ప్రజలకు తెలుసు అని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు అని అన్నారు.ఈ కార్యక్రమంలో రామ్మోహన్ గౌడ్ నరేందర్ చారి అజయ్ కుమార్ సాయి బాబా మరియు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు







## కరపత్రాల విషయంలో కాంగ్రెస్ పార్టీపై అసత్య ఆరోపణలు

### వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే విజయం

### పార్టీ విజయాన్ని జీర్ణించు కో లేకనే అసత్య ఆరోపణ లు

### చర్చలకు సిద్ధమంటున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**రామాయంపేట, నవంబర్ 19 (మరో ఉదయం):**

రామాయంపేట పట్టణం లో శనివారం రోజున బిఆ ర్ఎస్ పార్టీ కార్యాలయం లో ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి మీడియా సమావేశం లో కరపత్రాల విషయంలో కాంగ్రెస్ పార్టీపై అసత్య ఆ రోపణలు చేశారని ఆదివా రం రోజున కాంగ్రెస్ పార్టీ నాయకులు మీడియా స మావేశం నిర్వహించారు

అనంతరం టీపీసీసీ అధి కార ప్రతినిధి చౌదరి సుప్ర భాత రావు పల్లె.రామచం దర్ గౌడ్ రామాయంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి లు విలేకరుల సమావేశంలో మాట్లాడు తూ బిఆర్ఎస్ నాయకు లు కోనాపూర్ సొసైటీలో చేసిన అవినీతి ప్రజలకు తెలియదా అని అన్నారు స్థానికంగా బిఆర్ఎస్ నా యకుల పై రామయంపేట లో ఉన్న కేసులు ప్రజలకు తెలియనివా అని పేర్కొ న్నారు. కరపత్రాల విష యంలో కాంగ్రెస్ పార్టీ పై చేస్తున్న అసత్య ప్రచారా లు బిఆర్ఎస్ నాయకులు మానుకోవాలని వారు ధ్వ జమెత్తారు వచ్చే ఎన్ని క ల్లో బిఆర్ఎస్ పార్టీ ఓడి పోతుందనే భయంతోనే ఇలాంటి అసత్య ప్రచారా లు ఈ ఎన్నికల్లో చేస్తున్నా రని వారు మీడియా ముం దు తెలిపారు వచ్చేది కచ్చి తంగా కాంగ్రెస్ పార్టీ ప్రభు త్వమే అని కాంగ్రెస్ ప్రభు త్వం ఏర్పడిన తర్వాత వారిపై విచారణ చేపట్టి వారిని శిక్షిస్తామని అన్నా రు.ఈ సమావేశంలో కాం గ్రెస్ పార్టీ టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి చౌదరి సుప్రభాతారావు, పల్లె రాంచందర్ గౌడ్,అల్లాడి వెంకటేష్, రమేష్ రెడ్డి, విప్లవకుమార్ నాగులు, ఎనిశెట్టి అశోక్, మైనార్టీ నాయకులు జహిరుద్దీన్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నా జీవితం ప్రజల కోసమే అంకితం

**-ప్రజాస్వామ్యంలో ప్రజల కోసం పోరాటం చేసిన వారిపై బరాబర్ కేసులు ఉంటాయి,**

**-నా చివరి శ్వాస వరకు చేవెళ్ల ప్రజలతో వుంటా,**

**-చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అబ్యర్థి పామేన భీమ్ భరత్**

**నవంబర్ 19 (మరో ఉదయం):**

ప్రజాస్వామ్య దేశంలో ప్రజల హక్కుల కొరకు సమ సమాజ నిర్మాణం కోసం ప్రతి పేదవాడికి న్యాయం దక్కడానికి పోరాడినప్పుడు బరాబర్ కేసులు ఉంటాయని చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి పామేనా బీమ్ భరత్ అన్నారు. ఎన్నికల్లో భాగంగా శంకర్పల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం కార్యక్రమంలో ఆయన పాల్గొని స్వచ్ఛందంగా తరలివస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులను కాంగ్రెస్ పార్టీ పట్ల ఆధర అభిమానాన్ని చూపిస్తున్న ప్రజలను నేను ఎప్పటికీ మర్చిపోలేనని 10 సంవత్సరాల కేసీఆర్ రాక్షస పాలనకు స్వస్తి పలకాల్సిన సమయం వచ్చిందని అన్నారు. లక్షల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని అప్పనంగా



పందికొక్కుల్లా వారి కుటుంబమే మెక్కిందని తెలంగాణ తెచ్చుకున్న తర్వాత కూడా రైతులకు బేడీ లేపించిన కేసీఆర్ ఎంతోమంది రైతుల ఆత్మహత్యలకు కెసిఆర్ కారణమయ్యాడు. పేదల పక్షాన మాట్లాడేది పేదలకు అండగా నిలిచేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని రాష్ట్రమంతా కాంగ్రెస్ ప్రభంజనం నడుస్తుందని వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వానికి చేవెళ్ల గడ్డ నుంచి భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆయన కోరారు. ప్రజాస్వామ్య దేశంలో బడుగు బలహీన వర్గాలు ఆధిపత్య వర్గాలు పెత్తనం చేస్తుంటే పేద ప్రజల హక్కుల కోసం ఉద్యమించిన ప్రతి వాడిపై ఈ దేశంలో కేసులు బరాబర్ ఉంటాయని వాటిని ప్రతిరోజూ టిఆర్ఎస్ నాయకులకు ఎత్తిచూపటమే ఒక పని అయిపోయిందని అన్నారు. వారికి వారు చేసిన అభివృద్ధి ఏమి లేక ప్రజలకు చెప్పడానికి ఏమీ తోచక వారు అభివృద్ధి పేరుతో ప్రజలకు చెబితే ప్రజలు చెంప చెల్లుమనేలా తిరగబడుతున్నారని నిత్యం నాపై బురద జల్లుతున్నారని అన్నారు . ఏది ఏమైనా నా బాల్యం నుంచి ఇప్పటివరకు నా జీవితమంతా ప్రజల కోసమే పోరాడానని చేవెళ్ల ప్రజల కోసం నా జీవితం అంకితం అని అన్నారు. నా చివరి శ్వాస వరకు చేవెళ్ల ప్రజల హక్కుల కోసం పోరాడుతానని చేవెళ్ల ప్రజలతోనే ఉంటానని మరొకసారి భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీని గెలిపించి ఈ 10 సంవత్సరాల పాలనను కేసీఆర్ నిరంకుశ పాలను అంతమందించాలని అన్నారు నిత్యం వేల సంఖ్యలో బిజెపి బి.ఆర్.ఎస్ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న ప్రతి ఒక్కరికి మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు

# ఏ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయని కెసిఆర్ ప్రభుత్వాన్ని బొంద పెట్టాలి.

**-కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మరుసటిరోజే ఆరు గ్యారంటీల పథకాలు అమలు చేస్తాం.**

**-పక్క ఇళ్ల నిర్మాణం, యువత కోసం కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తాం**

**-ఆరోగ్యశ్రీ, 108, ఫీజు రియంబర్సెంట్, ఉచిత విద్యుత్, కాంగ్రెస్ పార్టీ ఘనతే.**

**-కాంగ్రెస్ నాయకులు, ఎర్రబెల్లిగూడెం మాజీ సర్పంచ్ బండారు మల్లయ్య.**

**మహబూబాబాద్ , నవంబర్ 19 (మరో ఉదయం):**

ఏ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయని కెసిఆర్ ప్రభుత్వాన్ని బొంద పెట్టి.. కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే 6 గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని... 60 సంవత్సరాల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపిస్తే తెలంగాణను బంగారు తెలంగాణగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని కాంగ్రెస్ నాయకులు ఎర్రబెల్లి గూడెం మాజీ సర్పంచ్ బండారు మల్లయ్య అన్నారు. రూపకల్పనతో పాటు పక్కా ఇండ్ల నిర్మాణం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఒడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం మహబూబాబాద్ నియోజకవర్గ నెల్లికుదురు మండలం ఎర్రబెల్లి గూడెం గ్రామంలో ఇంటింటికి కాంగ్రెస్ గడపగడపకు మురళి నాయక్ ఎర్రబెల్లి గూడెం కాంగ్రెస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బండారు మల్లయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తేనే భవిష్యత్తు బాగుంటుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పేదలకు పక్కా ఇల్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే యువతకు పెద్దపీట వేస్తూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతోపాటు గ్యాస్ సిలిండర్లు 500



రూపాయలకే అందించడం జరుగుతుందని.. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న ఇతర రాష్ట్రాలలో ఈ గ్యారెంటీ లని అమలు చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ఆరోగ్యశ్రీ, 108, ఫీజు రీయింబర్స్మెంట్, రైతులకు ఉచిత విద్యుత్, అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలను ప్రవేశపెట్టామని అన్నారు. అధికారంలోకి వచ్చిన 100 రోజులోనే హామీలను అమలు చేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను కాపీ చేసి పింఛన్లు పెంచేస్తామని టిఆర్ఎస్ ప్రభుత్వం చెప్తుందని, ఉన్న పింఛన్లు సమ యానికి ఇవ్వడం లేదు కానీ కొత్త పింఛన్లు ఇస్తామని ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు గాని సన్నబియ్యం ఇస్తామని మాయమాటలతో ప్రజలను మధ్య మరోసారి అధికారంలోకి రావాలని చూస్తున్న కెసిఆర్ ప్రభుత్వానికి తమ ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పొనుగోటి కిషన్ రావు, పల్లె యాకయ్య, శీలం మధు, పనికెర విజేందర్, శ్రీరాముల ముత్తయ్య, పెద్ద కాసు యాకయ్య, యశోద, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గంగుల, పురమళ్ల నయీం బ్రదర్స్

**భూకబ్జాలు, అవినీతి చేయడమే వాళ్ల పని**

**ఓటమి ఖాయమని తేలడంతో నాపై దొంగ వీడియోలు సృష్టించే కుట్ర**

**మీ తరపున కొట్లాడిందెవరో. అవినీతిపరులెవరో ఆలోచించండి**

**ప్రజల్లారా. విజతతో ఓటేయండి**

**కరీంనగర్ ప్రజలకు బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ పిలుపు**

**కమాన్ చౌరస్తాలో భారీగా తరలివచ్చిన జన**

**బండి సంజయ్ జై అంటూ నినాదాలు.**

**కరీంనగర్ బ్యూరో నవంబర్ 19 (మరో ఉదయం):**

"కరీంనగర్ లో కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులిద్దరూ భూకబ్జాదారులే.. వీళ్లద్దరూ నయీం బ్రదర్స్. కనబడ్డ భూములను కబ్జా చేయడమే వీళ్లపని." అంటూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. తానేనాడు వాళ్ల మాదిరిగా భూకబ్జాలు చేయలేదని, అవినీతికి పాల్పడలేదన్నారు. ప్రజల కోసమే పోరాడిన చరిత్ర తనదని అన్నారు. గంగుల కమలాకర్ గెలిచే అవకాశం లేదని సర్వేలు తేల్చడంతో%ా% నా వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేందుకు మార్ఫింగ్ లు చేసి దొంగ వీడియో, ఆడియోలు సృష్టించి ప్రజలను గందరగోళంలో పడేసే పెద్ద కుట్రకు తెరదీశారని చెప్పారు. కరీంనగర్ ప్రజలంతా విజతతతో ఆలోచించి ఓటేయాలని కరీంనగర్ ప్రజలకు పిలుపునిచ్చారు.

కమాన్ చౌరస్తాలో ప్రచారం నిర్వహించారు. బండి సంజయ్ రాకతో విపరీతంగా జనం తరలివచ్చారు. మహిళలు, యువకులు ఘన స్వాగతం పలికారు.. ఈ సందర్భంగా బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు

గంగుల కమలాకర్ 3సార్లు ఎమ్మెల్యేగా పనిచేశారు. ఎవరికైనా ఇండ్లు ఇచ్చారా? మోదీ ప్రభుత్వం తెలంగాణకు 2.4 లక్షల ఇండ్లు మంజూరు చేస్తే కేసీఆర్, గంగుల ఆ నిధులన్నీ దారి మళ్లించారే తప్ప పేదలకు ఒక్క ఇల్లు ఇవ్వలేదు మంత్రిగా ఉంటూ ఒక్కరికైనా కొత్త రేషన్ కార్డు ఇచ్చారా? ఒక్కరికైనా ఉద్యోగమిచ్చారా? ఒక్కరికైనా నిరుద్యోగ భృతి ఇచ్చారా? సమాధానం చెప్పాలి..

మోదీ ప్రభుత్వం 6 నెలల్లోనే 6 లక్షల ఉద్యోగాలివ్వడంతోపాటు ఏ ఒక్క అవినీతి ఆరోపణలకు తావివ్వకుండా పరీక్షలన్నీ సజావుగా జరపడంతోపాటు నియామక పత్రాలు అందజేసిన ఘనత మోదీదే%ా%కానీ కేసీఆర్ ప్రభుత్వం నిరుద్యోగుల ఉసురు పోసుకుంది. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీతో నిరుద్యోగులను రోడ్డున పడేశారు. వాళ్ల తరపున నేను కొట్లాడి జైలుకు పోయిన.

ఎంపీగా ఉంటూ బండి సంజయ్ కరీంనగర్ ఏం చేశాడని చెబుతున్న గంగులకు తెల్వదా?...



9 వేల కోట్ల నిధులు తీసుకొచ్చానని? స్మార్ట్ సిటీ నిధులను కొట్లాడి నేను తీసుకొస్తే కొబ్బరికాయ తానే తెచ్చినట్లు ఫోజులు కొట్టిందెవరు? తీగలగుట్టపల్లి ఆర్వోబీ నిర్మాణానికి నిధులు తెచ్చిందెవరు? కరీంనగర్..వరంగల్, కరీంనగర్%ా%జగిత్యాల రోడ్డు నిర్మాణ నిధులు నేనే తీసుకొచ్చిన. జిల్లా ఆసుపత్రి అభివృద్ధికి నిధులు నేనే తీసుకొచ్చిన%ా% అయినా తానే చేశానంటూ గంగుల చెప్పడం సిగ్గు చేటు.. దమ్ముంటే అభివృద్ధి, నిధులపై చర్చకు రావాలని గంగులకు సవాల్ చేస్తున్నా..ప్రశ్నిస్తుంటే.. నాపై అవినీతి అరోపణలు చేస్తున్నడు.. నేను గంగులకు సవాల్ చేస్తున్నా"నా ఆస్తిపాస్తుల డాక్యుమెంట్లన్నీ తీసుకురా వాటిని ప్రజలకు రాసిస్తా. మరి నువ్వు సంపాదించిన ఆస్తుపాస్తిల డాక్యుమెంట్లను తీసుకొస్తా వాటిని ప్రజలకు రాసిచ్చేందుకు సిద్ధమా?బీజేపీ నేతలు అవినీతికి పాల్పడితే మోదీ గారు బొందపెడతారు నేను అవినీతికి పాల్పడితే నాకు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పదవి ఎట్లా ఇస్తారు? హెలికాప్టర్ ఇచ్చి రాష్ట్రమంతా తిరగమని ఎందుకు చెబుతారు? గంగుల అవినీతిపరుడివి కాబట్టే కేసీఆర్ ఆయనను కరీంనగర్ కే పరిమితం చేశారు. బి.ఫాం ఇవ్వకుండా సతాయించాడు.. చివరకు దారుస్సలాంపోయి ఒవైసీ కాళ్లు పట్టుకుని టిక్కెట్ తెచ్చుకున్నడు..కరీంనగర్ లో కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులిద్దరూ భూకబ్జాదారులే.. వీళ్లద్దరూ నయీం బ్రదర్స్. కనబడ్డ భూములను కబ్జా చేయడమే వీళ్లపని. నేనేనాడు భూకబ్జాలు చేయలే అవినీతికి పాల్పడలేదు. ప్రజల కోసమే పోరాడిన. మీరు గెలిపించిన బండి సంజయ్ ఏనాడూ భయపడలే మీ కోసం నిలబడి కలబడ్డడు.. పేదలకు ఇండ్లు ఇవ్వాలని, పెన్షన్ ఇవ్వాలని, రేషన్ కార్డులు ఇవ్వాలని కొట్లాడిన. నిరుద్యోగులు, రైతులుసహా అన్ని వర్గాల పక్షాన కొట్లాడిన. అందుకే ఎన్ని పైసలు పంచైనా సరే ఎన్ని కుట్రలు చేసైనా సరే నన్ను ఓడించాలని కేసీఆర్ చెబుతున్నడు.. ఓటుకు రూ.10 వేలు, మొబైల్ ఫోన్లు పంచేందుకు గంగుల సిద్ధమైండు..

అయినా గంగుల గెలిచే అవకాశం లేదని సర్వేలు తేల్చడంతో నా వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేందుకు దొంగ వీడియో, ఆడియోలు సృష్టించి ప్రజలను గందరగోళంలో పడేసే పెద్ద కుట్రకు తెరదీసిండు ప్రజలంతా ఆలోచించి ఓటేయాలని కోరుతున్నా..

మార్పు కోసం ...
మరో ఉదయం

# పార్టీలు మారుతున్న నాయకులు!

-ఉదయం ఒక పార్టీలో..
సాయంత్రానికి మరో
పార్టీలోకి జంప్..

-అయినా కండువాలు
కప్పుతున్న ప్రధాన పార్టీలు!

**జూలూరుపాడు నవంబర్ 19 (మరో ఉదయం):**

అసెంబ్లీ ఎన్నికల వేళ పార్టీల్లో ఉన్న నేతలు ఎప్పుడో ఏ పార్టీలో చేరుతారో తెలియని పరిస్థితి నెలకొంది. ఉదయం ఓ పార్టీ.. సాయంత్రం మరో పార్టీలో చేరిన సందర్భాలు ఉన్నాయి. కొన్ని గంటల వ్యవధిలోనే కొందరు నాయకులు కండువాలు మార్చుతున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు తమవైపు తిప్పుకొని కండువాలు కప్పే కార్యక్రమాన్ని పనిగా పెట్టుకుంటున్నాయి. నెలలో అధికార పార్టీ నాయకులు ఎంతోమందిని బీఆర్ఎస్‌లోకి చేర్చుకున్నారు. వైరా నియోజకవర్గంలోని జూలూరుపాడు మండలంలో ఎక్కువగా పార్టీలు మారుతున్నారు. ప్రస్తుతం శాసన సభ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకెళ్తున్న ప్రధాన పార్టీల్లోకి పలువురు నేతలు మారడం చర్చనీయాంశమైంది.



### నాయకుల తీరుతో జనంలో సన్నగిల్లిన నమ్మకం

నాయకులు తమకు అనుకూల పార్టీ మార్పుతో బ లం పెరుగుతోందనే విశ్వాసంలో ఉంటున్నారు. కొ న్నిసార్లు వ్యతిరేకత కూడా వస్తోంది. ఇన్నాళ్లు వేరే ఓ పార్టీలో తిరిగి ఇప్పుడు మరో పార్టీలో చేరడంతో ఇటు సొంత పార్టీలో వారితోపాటు, అటు జనంలో ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయి. చేరికలు అధికమై పాత, కొత్త కలయికతో నాయకుల మధ్య సఖ్యత కుదరడం లేదు. అభ్యర్థులకు కొత్త వారికి ప్రాధాన్యత ఇస్తే, పాత వాళ్లు అలక పూనుతున్నారు. కొత్త వారి రాకతో సీనియర్ నాయకులైన తమకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని చెప్పుకుంటున్నారు. నాయకుల మాట మార్చిన తీరుతో జనంలో సైతం నమ్మకం సన్నగిల్లుతోంది. స్థానికంగా ఉన్న నాయకత్వంపై, పార్టీపైనా వ్యతిరేకత వస్తోంది. దీంతో నిబద్ధతతో ఉన్న నాయకులకే ప్రజల్లో ఓటు రాల్చే అవకాశం ఉంది. ఈ క్రమంలో ఓట్లు పడే వరకు కూడా జిల్లాలో ఇంకా కొందరు పార్టీలు మారుతారనే ప్రచారం జరుగుతోంది. దీంతో ఎప్పుడు ఎవరు ఏ పార్టీలో ఉంటున్నారో తెలియక సతమతం అవుతున్నారు. మరోవైపు కొందరు చేరిన పార్టీలో సరైన ప్రాధాన్యత దక్కడం లేదని తిరిగి సొంత గూటికి వెళ్లే పనిలో ఉన్నారు. ఇక కొందరు ఎన్నికల వేళ తమ అవసరాలు తీర్చే పార్టీలో చేరుతున్న నాయకులు కూడా ఉన్నారు. ఇక కొందరు పాత పార్టీకి కోవర్టుగా ఉన్నారనే భయం లేకపోలేదు. దీంతో ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి పార్టీలో చేర్పించుకుంటే మేలు కంటే నష్టం జరగకుండా ఉంటే చాలనే భావనలోనూ అభ్యర్థులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# బీఆర్ఎస్ లో చేరిన కొండకుడెం సర్పంచ్ దొంతేబోయన శ్రీనివాసరావు

## కండవ కప్పి పార్టీ లోకి ఆహ్వానించినా మదన్ లాల్


**వైరా నవంబర్ 19 మరో ఉదయం**

వైరా మండలం కొండకుడెం గ్రామా సర్పంచ్ దోంతేబోయన శ్రీనివాసరావు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో ఆదివారం వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ సమక్షంలో వైరాలో చేరారు. ఈ సందర్భంగా బాణోత్ మదన్ లాల్ సర్పంచ్ దోంతేబోయన శ్రీనివాసరావు కు పార్టీ కండవ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు .ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, మద్దెల రవి ,మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు,దిశ కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జునరావు,బీఆర్ యస్ జిల్లా నాయకులు డాక్టర్ కాపా మురళి క్రిష్ణా,మాదినేని రామనారాయణ,జడ్పీ కో ఆప్షన్స్ సభ్యుడు లాల్ మహ్మద్, కౌన్సిలర్ మాదినేని సునీత,మాజీ వైస్ ఎంపీపి తన్నీరు జ్యోతి,కొత్తా వెంకటేశ్వరరావు ,సొసైటీ డైరెక్టర్ దోంతేబోయన వెంకటేశ్వర్లు, మాదినేని దుర్గాప్రసాద్,మరికంటి శివ,ఏదునూరి శ్రీనివాస్ రావు, లగడపాటి ప్రభాకర్ రావు,మున్సిపాలిటీ కో ఆప్షన్స్ సభ్యులు బిబా,అప్పాం సురేష్,వనమా చిన్ని,మెరంపుడి ప్రసాద్,కారూకొండ బోస్,పణీతి సురేష్,మేదరమెట్ల శ్రీనివాస్ రావు,అదురి ప్రేమ్ కుమార్,గుజ్జర్లపుడి దేవ రాజు, నల్లబోలు వెంకటరెడ్డి,తన్నీరు కిషోర్,నందిగామ మణోహర్, బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి,యంద్రతి గోపాలరావు,మాతంగి వెంకటేశ్వరరావు,విలసాగరం నరేష్,,పెరుగు ప్రసాద్,సింగవరపు నరేష్,మాచర్ల శంకర్,మాడూపల్లి క్రిష్ణా,నల్లగొండ నాని,సోమవారం వల్లేపు రాము,పూర్ణకంటి రామా లక్ష్మణ్ లు,పణీతి శాంతయ్య,గుత్తికొండ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ పార్టీ ఇంటింటా ప్రచారం


**జూలూరుపాడు నవంబర్ 19 మరో ఉదయం**

జూలూరుపాడు మండలపరిధిలోని ఎస్సీ కాలనీ లో ఆదివారం మోదుగు రామకృష్ణ ,చాపలమడుగు రామ్మూర్తి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మోదుగు రామకృష్ణ మాట్లాడుతూ బిఆర్ఎస్ తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలు చేస్తున్న అభివృద్ధి పనులు దేశంలోనే ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. సంక్షేమ పథకాల కొనసాగింపు కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ను మరోసారి సీఎంగా గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. .ఈ కార్యక్రమంలో మంద నరసింహారావు (మాస్) మోదుగ నరసింహారావు, పోతురాజు నరసింహారావు, నారా పోగు నరసింహారావు, తప్పెట్ల రాములు , ఇశ్రం రవి, పోతురాజు మురళి, మంద మహేష్ ,సంతాపురపు ప్రవీణ్, పోతురాజు నరసింహారావు (పండు) గ్రామ పెద్దలు మదన్ లాల్ అభిమానులు పాల్గొన్నారు



# కార్యకర్తలకు ధన్యవాదాలు.. సీనియర్ నాయకులు మందపాటి రాజమోహన్ రెడ్డి

**అశ్వరావుపేట నవంబర్ 19 (మరో ఉదయం)**



భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు సార్ పర్యటనను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు అని సీనియర్ నాయకులు మందపాటి రాజమోహన్ రెడ్డి తెలిపారు. ఆదివారం నాడు అశ్వరావుపేట పట్టణం రింగ్ రోడ్డు సెంటర్ నందు అశ్వరావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు సారధ్యంలో.. కేటీఆర్ రోడ్ షో పెద్ద ఎత్తున నిర్వహించారు. కార్యకర్తలను పెద్ద ఎత్తున తరలించారు. రోడ్ షోను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా మందపాటి మాట్లాడుతూ.. కేటీఆర్ సార్ రోడ్ షోను, అశ్వరావుపేట మండలంలో జరిగిన ఎమ్మెల్యే పర్యటనను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అని పేర్కొన్నారు. మరింత ఉత్సాహంతో పనిచేసి ఎమ్మెల్యే గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# రామచంద్రనాయక్ గెలుపు కోసం సిపిఐ ఇంటింటికి ప్రచారం.

**మరిపెడనవంబర్ 19 (మరో ఉదయం)**

సిపిఐ బలపరిచిన నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రామచంద్రనాయక్ గెలుపు కోసం మరిపెడ మండల కేంద్రం మందుల బజారులో సిపిఐ ఇంటింటికి ప్రచారం నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ అవినీతికర, ఆహంకారపూరిత ప్రభుత్వాన్ని ఇంటికి పంపించి, సుదీర్ఘకాలంగా నియోజకవర్గ అభివృద్ధిని మరిచి ల్యాండ్, సాండ్, గంజాయి ,బియ్యం మాఫియా ద్వారా కోట్లాది రూపాయలు గడించి , తన అనుచరుల ఆగడాలతో ప్రజలు విసిగి వేసారి పోయారని ఎన్నికలలో ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్ గౌడ్ ,మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ, అబ్దుల్ రషీద్, కరణం రాజన్న ,కన్నె వెంకన్న తదితర నాయకులు పాల్గొన్నారు.



# కూనంనేని సాంబశివరావు విజయాన్ని కాంక్షిస్తూ పదో వార్డులో గడపగడపకు సిపిఐ ప్రచారం

**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 19 (మరో ఉదయం)**

తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరుగుతున్న ఎన్నికలను పురస్కరించుకొని కాంగ్రెస్, సిపిఎం, టీజేఎస్, మేధావి వర్గాలు బలపరిచిన సిపిఐ అభ్యర్థి కామ్రేడ్ కునంనేని సాంబశివరావు విజయాన్ని కాంక్షిస్తూ పదో వార్డులోని నెహ్రూ బస్తిలో ఇంటింటికీ ,గడప,గడపకి కంకి కోడవలి గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మాజీ మున్సిపల్ లీడర్ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల నాయకులు హేరసింగ్ ,సత్యరాజ్, కాంపెల్లి దుర్గయ్య ,పదో వార్డ్ కౌన్సిలర్ మునిగడప పద్మ లు మాట్లాడుతూ శాసనసభలో అవినీతి పై ప్రశ్నించే కార్మిక ,కర్షక, బడుగు ,బలహీన వర్గాల ప్రజా గొంతుక కామ్రేడ్ కునంనేని సాంబశివరావుని అత్యధిక మెజార్టీతో గెలిపించి రాష్ట్రంలో సోనియా గాంధీ నాయకత్వంలో రాష్ట్ర కాంగ్రెస్ స్టార్ క్యాంపెనర్స్ రేవంత్ రెడ్డి ,భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తేవాలని ,తెలంగాణ రాష్ట్రాన్ని అందించిన అమ్మ సోనియమ్మ కలను సహకారం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు .కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారం కొస్తే ఆరు గ్యారెంటీ పథకాలను మంజూరు చేస్తుందని అన్నారు. వయోవృద్ధులకు ,వికలాంగులకు, వితంతువులకి వాయిదాల పద్ధతి కాకుండా ఒకేసారి 4016 రూపాయల పెన్షన్ ,రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి నెలకు 2500 రూపాయలు గృహలక్ష్మి పథకం ,ప్రతి ఇంటికి 200 యూనిట్ల కరెంటు ఉచితం ,అలాగే కల్యాణ లక్ష్మి పథకం కింద 1,0116 వేల రూపాయలతో పాటు తులం బంగారం, అదేవిధంగా రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి ఆరోగ్య భీమా 10 లక్షలు ,నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ,విద్యార్థులకు 18 సంవత్సరాలు దాటిన చదువుకునే విద్యార్థులకు స్కూటీ లు , ఉద్యోగ క్యాలెండర్ డిక్లరేషన్ ,రేషన్ షాపులలో తొమ్మిది రకాల నిత్యవసరాలను నిత్యవసర వస్తువులు అలాగే రైతు స్కీములు తదితర అనేక పథకాలను తన మేనిఫెస్టోలో చేర్చిందని అన్నారు. అందుకే తదితర పథకాలు అమలు కావాలంటే బ్యాలెట్ బాక్స్ లోని మూడో నెంబర్ కంకి కొడవలి గుర్తుపై ఓటేసి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలో తీసుకురావాలని ప్రజలకు వారు విజ్ఞప్తి చేశారు ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు హేరసింగ్ ,సత్యరాజ్ దుర్గయ్య సిపిఐ నాయకులు అల్ల కొండ మోహన్, హాజరయ్య ,తమ్మ బాబురావు, గట్టు చందు ,గోపి, ఎస్కె అస్లం ,వేణు ,మార్తమ్మ, మంగమ్మ ,రాజేశ్వరి ,వెంకట్ లక్ష్మి ,సునీత తదితరులు పాల్గొన్నారు.









# దళిత జీవితాల్లో వెలుగు నింపిన నాయకుడు కేసీఆర్

-వందేళ్లు చరిత్ర చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ ఏనాడైనా దళిత కోసం పది పైసలు ఇవ్వలేదు

-రేవూరి ప్రకాష్ రెడ్డి ఓ ఫ్యారాచూట్ నాయకుడు..

- సీజన్లో వచ్చే పక్షి లెక్క ఎన్నికలప్పుడు మాత్రం వచ్చే ప్రజల మధ్యలోకి వచ్చే అవకాశ వాది రేవూరి ప్రకాష్ రెడ్డి

**వరంగల్ జిల్లా నవంబర్ 19 (మరో ఉదయం)**



పరకాల నియోజకవర్గంలోని పరకాల పట్టణం నందు 1,12,14, 15,22 వ వార్డు లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన పరకాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే దళిత గిరిజన వ్యతిరేకి పార్టీని,బీఆర్ఎస్ అంటేనే దళిత గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపిన పార్టీ అని అన్నారు.అందుకే గిరిజనులు తమను తామే పాలించుకోవాలని సదుద్ధేశ్యంతో తాండలను పంచాయితీలుగా మార్చిన ఏకైక సీఎం కేసీఆర్ గారని,గిరిజనుల అంటే అంత ప్రేమ ఉంటే అరవై ఏండ్లలో నలభై ఏండ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ తాండలను పంచాయితీలుగా ఎందుకు చేయలేదో కాంగ్రెస్ నేతలు సమాధానం చెప్పాలాని అన్నారు.దశాబ్ధాలుగా ఉన్న పోడు భూముల పట్టా సమస్యలను ఎందుకు పరిష్కరించలేదని ప్రశ్నించారు.వందేళ్ల చరిత్ర అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ ఏనాడైన దళితులకు పది పైసలు ఇచ్చిందా అన్నారు.దేశంలోనే కాదు ప్రపంచంలోనే తొలిసారిగా తెలంగాణలో దళితులకు దళితబంధు కింద పది లక్షలు,మైనార్టీలకు మైనార్టీ బంధు కింద లక్ష రూపాయలు,బీసీలకు బీసీ బంధు కింద లక్ష రూపాయలు ఎలాంటి వడ్డీలేకుండా ఇస్తున్న ఏకైక సీఎం కేసీఆర్ గారని తెలిపారు.ముదిరాజులకు చేపపిల్లల పంపిణీ,నేతన్న గీతన్నలకు ఐదు లక్షల బీమాతో పాటు నెలకు ఆసరా రెండు వేల రూపాయలు ఇస్తుంది బీఆర్ఎస్ పార్టీని,ఉమ్మడి రాష్ట్రంలో పదేండ్లలో కాంగ్రెస్ ఇచ్చింది పదివేల ఉద్యోగాలు అయితే తెలంగాణ ఏర్పడిన పదేండ్లలోనే లక్ష అరవై వేల సర్కారు కొలువులిచ్చింది బీఆర్ఎస్ పార్టీని,మెగా టెక్స్ టైల్ ద్వారా యువతకు ఉపాధి లభిస్తుందని,రానున్న రోజుల్లో లక్షల ఉద్యోగాలు వస్తాయని,కాంగ్రెస్ పాలనలో కరెంటు కోతలు,విద్యుత్ లేక సబ్ స్టేషన్ల దగ్గర రైతుల ధర్నాలు,తాగునీటి కోసం ఇదే పరకాలలో ఆడబిడ్డలు ఖాళీ బిందెలతో ధర్నాలు రాస్తోరోకులు చేశారని అన్నారు.. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు...





# ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్ కు వరల్డ్ కప్ బహూకరించిన ప్రధాని మోదీ, ఆస్ట్రేలియా ఉప ప్రధాని

**వరల్డ్ కప్-2023 విజేత ఆస్ట్రేలియా**

**రికార్డు స్థాయిలో 6వ సారి టైటిల్ కైవసం**

**మోదీ, ఆస్ట్రేలియా ఉప ప్రధాని మార్లెస్ చేతుల మీదుగా కప్ అందుకున్న కమిన్స్**

దాదాపు 45 రోజుల పాటు సాగిన వరల్డ్ కప్ సంరంభం ముగిసింది. పాట్ కమిన్స్ నాయకత్వంలోని ఆస్ట్రేలియా జట్టు వన్డే ఫార్మాట్ లో ప్రపంచ విజేతగా నిలిచింది. అహ్మదాబాద్ లోని నరేంద్ర మోదీ స్టేడియంలో ఏకపక్షంగా సాగిన ఫైనల్లో ఆసీస్ జట్టు 6 వికెట్లతో ఆతిథ్య టీమిండియాను ఓడించింది. ఈ మ్యాచ్ కు హాజరైన భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఆస్ట్రేలియా ఉప ప్రధాని రిచర్డ్ మార్లెస్ విజేత కెప్టెన్ పాట్ కమిన్స్ కు వరల్డ్ కప్ ను బహూకరించారు. 6వ సారి వరల్డ్ కప్ గెలిచిన ఆసీస్ జట్టును వారు అభినందించారు.






# వరల్డ్ కప్ ఫైనల్లో టీమిండియా ఓటమికి కారణాలు ఇవే!

బౌలింగ్, ఫీల్డింగ్‌లో అదరగొట్టిన ఆస్ట్రేలియా

వేగంగా ఆడడమే గానీ పెద్ద స్కోరుపై దృష్టిపెట్టని కెప్టెన్ రోహిత్ కోహ్లీ-కేఎల్ రాహుల్ భాగస్వామ్యంలో నెమ్మదించిన జట్టు రన్‌రేట్ ఫైనల్‌లో ఓటమికి దారి తీసిన పలు కారణాలు భారత్ మూడోసారి ప్రపంచ కప్‌ను గెలవాలని కోరుకున్న అభిమానుల కలలు నెరవేరలేదు. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో భారత్ 6 వికెట్ల తేడాతో ఓడిపోయింది. 240 పరుగుల లక్ష్యాన్ని ఆస్ట్రేలియా సునాయాసంగా ఛేదించింది. అయితే లీగ్ దశలో కనీసం ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోని భారత్ ఫైనల్లో ఓడిపోవడం అభిమానులను షాక్‌కు గురిచేస్తోంది. అయితే ఫైనల్లో టీమిండియా ఓడిపోవడానికి కొన్ని ప్రధాన కారణాలు ఉన్నాయి. అవేంటో ఒకసారి గమనిద్దాం..

**పెద్ద స్కోర్ చేయలేకపోయిన కెప్టెన్ రోహిత్**

ప్రపంచ కప్ ఆరంభం నుంచి రోహిత్ శర్మ ఒకటే దూకుడుని కొనసాగిస్తున్నాడు. ఈ టోర్నీలో అతడి 121 స్ట్రైక్ రేట్ ఈ విషయాన్ని స్పష్టం చేస్తోంది. ఫైనల్ మ్యాచ్‌లో మరింత చెలరేగి ఆడాడు. అయితే వ్యక్తిగత స్కోరు 47 పరుగుల వద్ద ఔటయ్యాడు. ఆరంభంలో ప్రత్యర్థి బౌలర్లపై ఆధిపత్యం చెలాయించడమే లక్ష్యంగా బ్యాటింగ్ చేశాడు. పేసర్లు జోష్ హేజిల్‌వుడ్, స్టార్క్ ఓవర్లలో బాగానే పరుగులు రాబట్టాడు. అదే ఊపు స్పిన్నర్ మ్యాక్స్‌వెల్‌పై ప్రదర్శించాడు. ఈ క్రమంలో క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. జాగ్రత్తగా ఆడి పెద్ద స్కోరు చేయగలిగివుంటే బావుండేదని క్రికెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

**ఆస్ట్రేలియా ఫీల్డింగ్ అదుర్స్**

ఆస్ట్రేలియా ఆటగాళ్లు ఫైనల్ మ్యాచ్‌లో అద్భుతమైన ఫీల్డింగ్ చేశారు. టీమిండియా ఫీల్డింగ్‌తో పోల్చితే చాలా బెటర్‌గా మైదానంలో చురుగ్గా కదిలారు. చాలా బౌండరీలను ఆపారు. బౌండరీల వద్ద విన్యాసాలు చేస్తూ బంతులను అడ్డుకున్నారు. సెంచరీ హీరో ట్రావిస్ హెడ్ రోహిత్ శర్మ ఇచ్చిన అత్యంత క్లిష్టమైన క్యాచ్‌ని అందుకుని సంచలనం సృష్టించాడు. మరో సీనియర్ డేవిడ్ వార్నర్ వయసుతో సంబంధం లేకుండా పలు బౌండరీలను సేవ్ చేశాడు. ఈ విధంగా భారత్ పరుగులను విజయవంతంగా నియంత్రించారు. కెప్టెన్ కమ్మిన్స్ మంచి ఫీల్డ్ ప్లేస్‌మెంట్స్ చేయడం కూడా వారికి కలిసొచ్చింది. ఇది భారత బ్యాటర్‌లను ఒకింత నిరాశకు గురి చేసిందని చెప్పాల్సిందే.

**జంకుతూ ఆడిన గిల్, శ్రేయస్**

ఓపెనర్ శుభ్‌మన్ గిల్, మిడిలార్డర్ బ్యాట్స్‌మెన్ శ్రేయాస్ అయ్యర్‌లకు ఇది మొదటి వన్డే ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్ కావడంతో వారిలో ఒకింత ఆందోళన కనిపించింది. సులభమైన బంతిని క్యాచ్‌గా ఇచ్చి గిల్ వెనుదిరగడం మైనస్‌గా మారింది. ఇక నెదర్లాండ్స్, న్యూజిలాండ్‌లపై వరుస సెంచరీలు కొట్టిన శ్రేయస్ ఫైనల్ మ్యాచ్‌లో తేలిపోయాడు. 3 బంతుల్లోనే ఇన్నింగ్స్ ముగించాడు. ఫైనల్ మ్యాచ్‌లు ఆడిన అనుభవంలేకపోవడం వారికి మైనస్‌గా మారిందనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి.

**కోహ్లీ, రాహుల్ పార్ట్‌నర్‌షిప్ ఓకే... కానీ...!**

ఇండియా 81 పరుగులకే 3 వికెట్లు





కోల్పోయిన తర్వాత కోహ్లీ, రాహుల్ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. పరిస్థితికి తగ్గట్టు ఆడారు. అయితే చాలా నెమ్మదిగా ఆడడంతో జట్టు స్కోరు మందగించింది. వీరిద్దరి భాగస్వామ్యంలో కేవలం ఒకే బౌండరీ ఉందంటే ఎంత నెమ్మదిగా ఆడారో అర్థం చేసుకోవచ్చు.

**అదరగొట్టిన ఆస్ట్రేలియా కెప్టెన్ కమ్మిన్స్..**

ఫైనల్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్ అదరగొట్టాడు. టోర్నీ మొత్తం మీద 10 మ్యాచ్‌లు ఆడి 13 వికెట్లే పడగొట్టినప్పటికీ ఫైనల్ మ్యాచ్‌లో రాణించాడు. కోహ్లీ, శ్రేయస్ అయ్యర్ ల వికెట్లు తీసి జట్టుకు తిరుగులేని ఆధిపత్యాన్ని అందించాడు. ఆ తర్వాత టీమిండియా ఏ సమయంలో పెద్దగా పరుగులు రాబట్టలేక పోయింది. రన్ రేట్ బాగా నెమ్మదిం చింది. దీంతో భారత్ తక్కువ పరుగులకే కట్టడి చేయడంలో ఆస్ట్రేలియా విజయవంతమైంది.

**తేలిపోయిన భారత బౌలర్లు**

వరల్డ్ మొత్తం అదరగొట్టిన టీమిండియా బౌలర్లు ఫైనల్ మ్యాచ్‌లో అంచనాలకు తగ్గట్టు రాణించలేకపోయారు. ఆరంభంలో 3 వికెట్లు తీయడంతో ఆశలు చిగురించినా ఆ తర్వాత ఏమాత్రం ప్రభావం చూపించలేకపోయారు. ట్రావిస్ హెడ్, లబూషేన్ నెలకొల్పిన భారీ భాగస్వామ్యం టీమిండియా ఓటమికి బాటలు వేసింది.

# కన్నీటితో మైదానాన్ని వీడిన రోహిత్ శర్మ... వీడియో ఇదిగో!

**ఆసీస్ చేతిలో వరల్డ్ కప్ ఫైనల్లో ఓడిన టీమిండియా**

**భావోద్వేగాలను దాచుకోలేకపోయిన రోహిత్ శర్మ**

**సిరాజ్ కూడా కన్నీటి పర్యంతం... ఓదార్చిన ఇతర ఆటగాళ్లు**

వరల్డ్ కప్ ఫైనల్లో ఆస్ట్రేలియా గెలుపు పరుగు తీసిన మరుక్షణం టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ కన్నీటితో మైదానాన్ని వీడాడు. సాధారణంగా కూల్ గా ఉండే రోహిత్ శర్మ... ఇవాళ భావోద్వేగాలను దాచుకోలేకపోయాడు. ఉబికి వస్తున్న కన్నీటిని దాచుకునేందుకు తలదించుకుని మైదానం నుంచి బయటికి వచ్చేశాడు. దీనికి సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది. మరోవైపు, మహ్మద్ సిరాజ్ మైదానంలోనే కన్నీటి పర్యంతమయ్యాడు. సిరాజ్ ను బుమ్రా, కేఎల్ రాహుల్, కుల్దీప్ యాదవ్ ఓదార్చడం కనిపించింది. ఏదేమైనా, వరుసగా 10 మ్యాచ్ లు గెలిచి, ఫైనల్లో ఓడిపోవడం టీమిండియా ఆటగాళ్లను తీవ్ర వేదనకు గురిచేసింది.



# టీమిండియా మేము మీ వెంటే ఉన్నాం.. వరల్డ్ కప్ ఫైనల్లో భారత్ ఓటమిపై ప్రధాని మోదీ స్పందన

**ఈ రోజే కాదు.. ఎల్లప్పుడు వెంటే ఉంటామని భారత్ ఆటగాళ్లకు ప్రధాని మోదీ మద్ధతు**

**ప్రపంచ కప్‌లో జట్టు ప్రదర్శన, కప్ సాధించాలనే తపన విశేషమైనవని వ్యాఖ్య**

**విజేతగా నిలిచిన ఆస్ట్రేలియాకు అభినందనలు తెలిపిన ప్రధాని మోదీ**

ముచ్చటగా మూడోసారి వన్డే వరల్డ్ కప్‌ను ముద్దాడాలనే భారత్ ఆశలు అడియాసలు అయ్యాయి. కోట్లాదిమంది టీమిండియా అభిమానులకు బాధను మిగుల్చుతూ ఆస్ట్రేలియా ఏకంగా 6వసారి ప్రపంచ కప్‌ను కైవశం చేసుకుంది. అహ్మదాబాద్ వేదికగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ఏకంగా 6 వికెట్ల తేడాతో కప్ గెలుచుకుంది. ఫైనల్లో భారత్ ఓటమిపాలైనప్పటికీ టోర్నీలో టీమిండియా ప్రదర్శన పట్ల అభిమానులు సానుకూలంగా స్పందించారు. "మేము మీ వెంటే ఉన్నాం.." అంటూ మద్ధతుగా నిలుస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ కూడా టీమిండియా ఓటమి అనంతరం 'ఎక్స్' వేదికగా స్పందించారు. " డియర్ టీమిండియా ఈ ప్రపంచ కప్‌లో మీ ప్రదర్శన, కప్ సాధించాలనే మీ సంకల్పం ఎంతో విశేషమైనవి. గొప్ప స్ఫూర్తితో మ్యాచ్‌లు ఆడారు. దేశానికి ఎనలేని గర్వాన్ని తెచ్చిపెట్టారు. మేము ఈ రోజు, ఎల్లప్పుడూ మీతో ఉంటాం" అంటూ ఎక్స్ వేదికగా స్పందించారు. మరోవైపు వరల్డ్ కప్ 2023 విజేతగా నిలిచిన ఆస్ట్రేలియా జట్టుకు అభినందనలు తెలిపారు. టోర్నమెంట్‌లో ప్రశంసనీయమైన ప్రదర్శన చేశారని, అద్భుతమైన విజయంతో ముగించారని మోదీ పేర్కొన్నారు. అద్భుతమైన సెంచరీ నమోదు చేసిన ట్రావిస్ హెడ్‌కు అభినందనలు తెలియజేశారు.



# కప్ గెలిచిన ఆస్ట్రేలియాకు ప్రైజ్ మనీ ఎంతో తెలుసా...!

**భారత్ లో ముగిసిన వన్డే వరల్డ్ కప్**

**విజేతగా అవతరించిన ఆస్ట్రేలియా**

**ఆసీస్ జట్టుకు రూ.33.31 కోట్ల నగదు బహుమతి**

**రన్నరప్ టీమిండియాకు రూ.16.65 కోట్లు**

అక్టోబరు 5న ప్రారంభమై, ఎన్నో అద్భుతమైన బ్యాటింగ్ విన్యాసాలు, మరెన్నో ఆకట్టుకునే బౌలింగ్ ప్రదర్శనలకు వేదికగా నిలిచిన ఐసీసీ వన్డే వరల్డ్ కప్-2023 ముగిసింది. నేడు జరిగిన ఫైనల్లో ఆస్ట్రేలియా జట్టు 6 వికెట్ల తేడాతో టీమిండియాను ఓడించి, రికార్డు స్థాయిలో 6వ సారి వరల్డ్ కప్ ను గెలిచింది. కాగా, ఈ విజయంతో ఆసీస్ జట్టుకు కళ్లు చెదిరే ప్రైజ్ మనీ లభించింది. విజేతగా నిలిచిన కమిన్స్ సేనకు రూ.33.31 కోట్ల నగదు బహుమతి అందించనున్నారు. రన్నరప్ గా నిలిచిన టీమిండియాకు రూ.16.65 కోట్లు లభించనున్నాయి. సెమీఫైనల్స్ లో ఓటమిపాలైన దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్ జట్లకు రూ.6.66 కోట్ల చొప్పున ఇవ్వనున్నారు. లీగ్ దశలోనే నిష్క్రమించిన జట్లకు రూ.83 లక్షల చొప్పున ఇవ్వనున్నారు.




# మురళీధరన్ రికార్డును సమం చేసిన ఆడమ్ జంపా

**ప్రస్తుత ప్రపంచ కప్‌లో 23 వికెట్లు పడగొట్టిన ఆడమ్ జంపా**

**ఒకే ఎడిషన్‌లో 23 వికెట్లు తీసిన దిగ్గజ స్పిన్నర్ మురళీధరన్‌తో సమంగా నిలిచిన జంపా**

**ఫైనల్లో టీమిండియాపై ఒక వికెట్ తీయడంతో జంపా మైలురాయి**

ఆస్ట్రేలియా స్పిన్నర్ ఆడమ్ జంపా వన్డే వరల్డ్ కప్-2023లో అరుదైన రికార్డును నెలకొల్పాడు. ప్రస్తుత ప్రపంచ కప్‌లో 23 వికెట్లు తీసిన జంపా ఒకే వరల్డ్ కప్ ఎడిషన్ లో అత్యధిక వికెట్లు తీసిన శ్రీలంక దిగ్గజ స్పిన్నర్ ముత్తయ్య మురళీధరన్ సరసన చేరాడు. వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌లో భారత్‌పై ఒక వికెట్ తీయడంతో ఈ రికార్డును సొంతం చేసుకున్నాడు. 2007 వరల్డ్ కప్ ఎడిషన్‌లో మొత్తం 10 మ్యాచ్‌లు ఆడిన ముత్తయ్య మురళీధరన్ 23 వికెట్లు తీశాడు. ఆ రికార్డును జంపా సమం చేశాడు. ఈ జాబితాలో బ్రాడ్ హాగ్ (2007), షాహిద్ అఫ్రిది (2011) చెరో 21 వికెట్లతో రెండో స్థానంలో ఉన్నారు. మరోవైపు.. భారత గడ్డపై వన్డేల్లో 50 వికెట్లు తీసిన తొలి విదేశీ బౌలర్‌గా కూడా జంపా నిలిచాడు. ఈ రికార్డుని చేరుకోవడానికి జంపా 27 మ్యాచ్‌లు ఆడాడు. లీగ్ దశలో భారత్‌పై ఒక్క వికెట్ కూడా తీయలేకపోయినప్పటికీ మిగతా జట్లపై జంపా రాణించాడు. శ్రీలంకపై 4 వికెట్లతో మెరిశాడు. ఆ తర్వాత మ్యాచ్‌ల్లో నిలకడగా రాణించాడు. కాగా ఈ వరల్డ్ కప్ ఎడిషన్‌లో జంపా మొత్తం 11 మ్యాచ్‌లు ఆడిన విషయం తెలిసిందే.



Printed,Published and Owned by GILAKARA SRIDHAR,Printed at M/S Kakatiya Printers,H.No.24-91/72,73,74 IDA,Uppal,Uppal Mandal,Medchal-Malkajgiri District, Telangana, Published at, H.No. 1-5-631/276,Ambedkar Colony, Old Alwal Village, Alwal Mandal, Medchal-Malkajgiri District,Telangana., Cell : 91548 42842, Editor: GILAKARA SRIDHAR RNI No. TELTEL/2016/71618., Email : maroudayam20@gmail.com